క్లుప్తంగా

మౌనికకు అభినందనలు



మౌనికను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది

చీపురుపల్లి: దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన ప్రపంచ టెన్నీకాయిట్ పోటీల్లో బంగారు పతకం సాధించిన రెడ్డి మౌనికను మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు బొత్స సందీప్ గురువారం అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించవచ్చని, సంకల్పం ఉంటే దేనినైనా సాధించగలమని మౌనిక నిరూపిస్తోందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా, స్థానిక పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మౌనికతో పాటు కోచ్ రామారావును ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైఎస్సార్ సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ తదితరులు కలిసి, సన్మానించి, అభినందించారు.

క్రీడాదుస్తుల అందజేత



క్రీడాదుస్తులతో విద్యార్థులు, పక్కనే ఉపాధ్యాయులు

బొండపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 25 మంది విద్యార్థులకు ఎంపీపీ చల్లా చలంనాయుడు సమకూర్చిన క్రీడాదుస్తులను ప్రధానోపాధ్యాయుడు ఉమామహేశ్వరరావు, పీడీ పార్వతి చేతులమీదుగా గురువారం విద్యార్థులకు అందజేశారు. నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన వారికి క్రీడాదుస్తులు అందజేయాలని ఎంపీపీని వినతించగా, రూ.10 వేల విలువైన దుస్తులను ఆయన సమకూర్చారని, ఎంపీపీకి ధన్యవాదాలని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు.

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు దుర్గారావు

చీపురుపల్లి: రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థి చందక దుర్గారావు ఎంపికయ్యాడు. ఈ నెల 11వ తేదీన జిల్లా కేంద్రంలోని రాజీవ్ క్రీడామైదానంలో జరిగిన అండర్-19 విభాగంలో జరిగిన పోటీల్లో సదరు విద్యార్థి విశేష ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. అక్టోబరులో గుంటూరులో జరిగే పోటీల్లో దుర్గారావు పాల్గొంటారన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: మండలంలోని సీతంపేట గ్రామంలో కొర్రాయి లక్ష్మికి మంజూరైన రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతులమీదుగా గురువారం అందజేశారు. ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో లక్ష్మి కుమారుడు హేమంత్‌కుమార్ తీవ్రగాయాలపాలై, ఆస్పత్రిపాలవ్వగా వైద్య ఖర్చుల కోసం ఆర్థికసాయానికి సీఎంఆర్‌ఎఫ్‌కు ఆమె దరఖాస్తు చేసుకున్నారు. దురదృష్టవశాత్తు అతడు మృతి చెందగా, ఆయన వైద్యానికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్‌ను అందజేయడం గమనార్హం.

అర్హతే ప్రామాణికంగా పథకాలు



ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, సన్యాసినాయుడు

గుర్ల: అర్హతే ప్రామాణికంగా, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని జమ్ముపేట గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వారు నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ క్రమంలో పలువురు వారి దృష్టికి వచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ బి.బంగారునాయుడు, వైస్ ఎంపీపీ టి.తిరుపతిరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జె.స్వామినాయుడు, తహసీల్దారు పద్మావతి, సర్పంచ్ కె.వరలక్ష్మి, జమ్ము సర్పంచ్ జి.నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య భద్రతకు ప్రాధాన్యం



గంట్యాడ: పెణసాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో రోగికి ఈసీజీ తీస్తున్న దృశ్యాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ హైమావతి



చీపురుపల్లిరూరల్(గరివిడి): చీపురుపల్లి మండలం, పి.కె.పాలవలసలో నేత్రవైద్య శిబిరాన్ని సందర్శించిన బొత్స సందీప్‌బాబు



మెంటాడ(గజపతినగరం రూరల్): జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులకు మెడికల్ కిట్ అందజేస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుడు



వేపాడ: కుమ్మపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



శృంగవరపుకోట: సీతంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు



బొండపల్లి: అంబటివలసలో రోగికి మెడికల్ రిపోర్టు అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తోంది. గ్రామగ్రామాన నిర్వహిస్తున్న వైద్యశిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. గురువారం జరిగిన కార్యక్రమంలో రోగులకు ఆరోగ్య తనిఖీలు చేయడంతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని జిల్లా కేంద్రాస్పత్రికి రిఫర్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తున్నారని, 45 రోజుల పాటు అందుబాటులో ఉండే ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు కోరారు.

–సాక్షి నెట్‌వర్క్



దత్తిరాజేరు: టి.భూర్జవలసలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో చేస్తున్న ఈసీజీ పరీక్షలను పరిశీలిస్తున్న ఎంపీపీ సింహాద్రినాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి



బొండపల్లి: గరుడుబిల్లిలో వైద్య శిబిరానికి బారులుతీరిన రోగులు



కొత్తవలస: లక్కవరపుకోట మండలం, జమ్మాదేవిపేటలో పౌష్టికాహార స్టాల్‌ను సందర్శిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొత్తవలస: దెందేరులో వైద్యులకు సూచనలిస్తున్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు



జామి: ఎ.ఆర్.పేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సరయు

సీఎం జగన్‌తోనే పారదర్శక పాలన

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో పారదర్శక పాలన సాధ్యమని, రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న ఆయనకు మనమంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని వీలుపర్తి గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా పథకాలు అందించడం జరుగుతోందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పథకాలు అందుతున్నాయన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏ ఒక్క పథకం కావాలన్నా, అభివృద్ధి పని జరగాలన్నా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, నేతల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలా కాదని, అర్హత ఉంటే చాలు అని పథకాలు, పనులు మంజూరవుతున్నాయన్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీకి ప్రతినెలా రూ.1850 కోట్లను ప్రభుత్వం విడుదల చేసి, ఒకటో తేదీనే లబ్ధిదారులకు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇంతటి సుపరిపాలన అందిస్తున్న సీఎం జగనన్నను వచ్చే ఎన్నికల్లోనూ ఆశీర్వదించి, మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సత్యవంతుడు, డీసీసీబీ చైర్మన్ వి.వెంకటచినరామునాయుడు, జడ్పీటీసీ ఎస్.అప్పారావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకటరావు, పార్టీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, పంచాయితీ రాజ్ ప్రాంతీయ జోనల్ ఇన్‌చార్జ్ సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలపై ఎమ్మెల్యే సమీక్ష

వేపాడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న కాలనీ గృహనిర్మాణాలపై ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి, అర్హులకే సంక్షేమ పథకాలు అందించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామగ్రామాన ఇంటింటికీ వెళ్లినప్పుడు ఇల్లు కావాలని కొందరు, ఇంటిస్థలం కావాలని మరికొందరు అడిగారని, వారికి సంబంధించిన నివేదిక తయారు చేసి, ఇవ్వాల్సిన బాధ్యత సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందకపోయినా, ఇళ్లు మంజూరుకాకపోయినా సచివాలయ ఉద్యోగులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. మండలంలో గతంలో 350 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చామని, రెండో విడతలో మరో 600 మంది అర్హులను గుర్తించి, ఇళ్లు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. మండలంలో సొంత స్థలాలున్న వారికి 1038 ఇళ్లు మంజూరు చేశామని, 800 మంది నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. జగనన్న కాలనీలో 133 నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగతా నిర్మాణాలు పూర్తయ్యేలా లబ్ధిదారులను చైతన్యపరచాలన్నారు. అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించాలని తహసీల్దారు ప్రసన్నకుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ డి.సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఎం.జగ్గుబాబు, పంచాయతీరాజ్ ప్రాంతీయ కన్వీనర్ ఎం.సత్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్ బి.శ్రీను, ఎంపీడీవో పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం



చీపురుపల్లి: టాస్ వేసి, క్రీడాపోటీలు ప్రారంభిస్తున్న బొత్స సందీప్



శృంగవరపుకోట: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్సీ రఘురాజు

చీపురుపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల(బాలురు) మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పోటీలను ప్రారంభించిన మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు బొత్స సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. ప్రతీ క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తి కనబరచాలని, గెలుపోటములను ఒకేలా స్వీకరించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ క్రీడల్లో అందరూ ప్రతిభ కనబరిచి, ఆ తర్వాత జరిగే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా సత్తాచాటాలని ఆకాంక్షించారు. ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో ఉండే క్రీడానైపుణ్యాలను గుర్తించి, అవి మెరుగయ్యేలా చూడాలన్నారు. ఇక్కడ అథ్లెటిక్స్ పోటీలతో పాటు, త్రోబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, టెన్నీకాయిట్ పోటీలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వి.శిరీష, ఏఎంసీ చైర్మన్ డి.జనార్ధనరావు, సర్పంచ్ ఎం.సుధారాణి, వైఎస్సార్ సీపీ నేతలు ఐ.అనంతం, వి.శ్రీనివాసనాయుడు, బి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: స్థానిక ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ క్రీడామైదానంలో నియోజకవర్గ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు గురువారం ప్రారంభించారు. తొలుత ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని, ఆల్ ది బెస్ట్ తెలిపారు. క్రీడలతో శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతోందన్నారు. వీటితో పాటు క్రీడల్లో బాగా రాణించిన వారికి ఉద్యోగావకాశాలు కూడా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ పి.శ్రీరాములు, ఎంఈవో బి.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఒంపల్లిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

బొండపల్లి: మండలంలోని ఒంపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ చల్లా చలంనాయుడు ఓ ప్రకటనలో గురువారం వెల్లడించారు. రోగులు శిబిరానికి వచ్చి, వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు.

క్రీడాసామగ్రి పంపిణీ



చీపురుపల్లి(గరివిడి): విద్యార్థుల కోసం అందజేసిన క్రీడాసామగ్రితో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సిబ్బంది

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కె.పాలవలస ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడాసామగ్రిని గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, సర్పంచ్ మీసాల ప్రసాదరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు ప్రభుత్వ అండదండలు

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బొత్స అప్పలనరసయ్య



ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

మెంటాడ(గజపతినగరం రూరల్): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండదండలు ఉన్నాయని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని ఎం.కొత్తవలస సచివాలయం పరిధిలోని వేమలి గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని, అన్ని వర్గాలకు మేలు జరిగేలా ఆయన పథకాలు రూపొందించి, అమలు చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా, కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందివ్వడం జరుగుతోందని, ఈ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏ ఒక్క పథకం కావాలన్నా, అభివృద్ధి పని జరగాలన్నా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, నేతల కాళ్లచుట్టూ తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలా కాదని, అర్హులై ఉంటే చాలు అని, ఇంటికే నేరుగా సంక్షేమ పథకాలు వచ్చి, చేరుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.సావిత్రమ్మ, ఎంపీపీ బి. జ్ఞానదీపిక, జెడ్పీటీసీ జి.తవుడు, ఏఎంసీ చైర్మన్ వి.ముత్యాలనాయుడు, పీఏసీఎస్ చైర్మన్ కె.ఆదినారాయణ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

సంధ్యారాణికి బెస్ట్ ఇనిషియేటర్ అవార్డు



ఏయూ వైస్ చాన్సలర్ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సంధ్యారాణి

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు బి.సంధ్యారాణికి ఆంధ్రా యూనివర్సిటీ నుంచి బెస్ట్ ఇనిషియేటర్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆమెను కళాశాల సిబ్బంది గురువారం అభినందించారు. ఉన్నత్ భారత్ అభియాన్(యూబీఏ) రీజనల్ కో-ఆర్డినేటింగ్ ఇనిస్టిట్యూట్ ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అవార్డులు ప్రదానం చేయగా, యూబీఏ కో-ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తున్న లెక్చరర్ సంధ్యారాణికి ఈ అవార్డు రావడం విశేషం.

ఒత్తిడి లేని చదువు చెప్పాలి

గుర్ల: విద్యార్థులకు ఒత్తిడి లేని చదువు చెప్పాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు సూచించారు. స్థానిక కేజీబీవీ(కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం)ను గురువారం సందర్శించిన ఆయన అక్కడి విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, మౌలిక సదుపాయాలు, కేజీబీవీ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందజేయాలని సిబ్బందికి తెలిపారు. బయట వ్యక్తులు పాఠశాలలోకి రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతుల వారీగా వివిధ ప్రశ్నల ద్వారా విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాప్రగతికి కృషి చేయాలని సిబ్బందిని కోరారు.

సమాచార హక్కుచట్టంపై అవగాహన సదస్సు

శృంగవరపుకోట: స్థానిక వివేకానంద విద్యాసంస్థల్లో సమాచార హక్కుచట్టంపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టం ఉపయోగించుకునే తీరును విద్యార్థులకు జిల్లా సమాచార చట్టం అసోసియేషన్ కన్వీనర్ ఎల్లపు సన్యాసిరావు తదితరులు వివరించారు. ప్రభుత్వ పనితీరు, ప్రభుత్వ కార్యాలయాల్లోని వివిధ విభాగాల నుంచి పౌరులకు కావాల్సిన సమాచారం పొందేందుకు, ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేత్రవైద్య శిబిరం

శృంగవరపుకోట: ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపోలో ఉచిత నేత్రవైద్య శిబిరం గురువారం నిర్వహించారు. డిపో మేనేజర్ కె.రమేష్ ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో 70 మందికి నేత్రవైద్య తనిఖీలు చేపట్టారు. వీరిలో ఇద్దరు శస్త్రచికిత్సకు, 50 మందిని కళ్లద్దాలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆనంద్‌కుమార్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

గంట్యాడ: బాల్యవివాహాలను అరికట్టాలని జిల్లా సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ(ఎస్‌బీసీసీ) జిల్లా సమన్వయాధికారి బి.రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని నరవ మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన సదస్సులో ఆయన బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనత, పౌష్టికాహారం లోపం, జంక్‌ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు వివరించారు. ప్రతిఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 112 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా రికార్డుల నిర్వహణ

బొండపల్లి: మండలంలోని బి.రాజేరు గ్రామ ఎంపీపీ స్కూలును ఎంఈవోలు కె.శోభారాణి, ఎ.వెంకటరమణ గురువారం సందర్శించారు. పాఠశాల రికార్డులతో పాటు విద్యార్థుల విద్యాప్రమాణాలు పరిశీలించారు. పక్కాగా రికార్డులు నిర్వహించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని, ఎప్పటికప్పుడు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలని సూచించారు.


నేటినుంచి కళాజాతా ప్రదర్శనలు

గజపతినగరం: మండల కేంద్రంలో శుక్రవారం నుంచి ఈ నెల 17వ తేదీ వరకు తడిచెత్త-పొడిచెత్తల సేకరణ వల్ల కలిగే ప్రయోజనాలు, గ్రామీణ ప్రాంతాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ కళాజాత కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల వారీగా ప్రదర్శనలు ఇచ్చేందుకు షెడ్యూల్ ఖరారైంది. 13న గజపతినగరం, గంగచోళ్లపెంట, గుడివాడ, బంగారమ్మపేట, భూదేవిపేట, దావాలపేట గ్రామాల్లో.. 14న కాలంరాజుపేట, కెంగువ, కొనిశ, కొత్తబగ్గాం, లింగాలవలస, లోగిశ గ్రామాల్లోను.. 15న మర్రివలస, మదుపాడ, ఎం.గుమడాం, మరిపల్లి, ఎం.కొత్తవలస, ముచ్చర్ల గ్రామాల్లో.. 16న పాతబగ్గాం, పురిటిపెంట, పిడిశీల, రామన్నపేట, సాలిపేట, సీతారాంపురం, 17న శ్రీరంగ రాజపురం, తుమికాపల్లి, వేమలి, జిన్నాం, కె.ఎస్.ఆర్ పురం, రంగుపురం గ్రామాల్లో కళాకారుల బృందం పర్యటించి, ప్రదర్శనలు ఇవ్వనుంది.

ద్రవజీవామృతం తయారీపై అవగాహన

వేపాడ: మండలంలోని కృష్ణారాయుడుపేట గ్రామంలో ద్రవజీవామృతం, కషాయాల తయారీపై గురువారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ సన్యాసమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో భాగంగా తయారు చేసే సేంద్రియ ఎరువులతో పంటకు పట్టే చీడపీడలు, తెగుళ్లు నివారించవచ్చన్నారు. ప్రతీ రైతు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని కోరారు.

ఎమ్మెల్సీ పరామర్శ



రామలక్ష్మిని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ రవిబాబు

శృంగవరపుకోట: మండలంలోని కిల్తపాలెం పంచాయతీ పరిధిలోని భర్తాపురానికి చెందిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి తండ్రి అంగురయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు ఎమ్మెల్సీ కుంభా రవిబాబు గురువారం స్థానిక పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసముంటున్న రామలక్ష్మి ఇంటికి వెళ్లి, ఆమెను పరామర్శించారు. అనంతరం ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.